# గురుకుల్ విద్యాలయ అభివృద్ధికి కృషి



సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును కలిసి వినతి పత్రం అందజేస్తున్న యాదగిరి యాదవ్

ఘట్ కేసర్, ఫిబ్రవరి 18 : పట్టణంలో శిథిలావస్థకు చేరుకున్న గురుకుల్ విద్యాలయ అభివృద్ధికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు సహకారం అందిస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మంగళవారం ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో పూర్వవిద్యార్థులు నగరంలోని హరీశ్‌రావు నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. పేదలకు ఆశ్రయం కల్పించి ఉన్నతవిద్యను అందించి ఉత్తములుగా తీర్చిదిద్దిన గురుకుల విద్యాలయ పరిస్థితిని ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా.. ఫలితం లేకుండా పోయిందని పేర్కొన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి విద్యాలయ అభ్యున్నతికి సహకారం అందించాలని కోరారు. హరీశ్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థుల ఉద్యోగ భద్రత కల్పించే విద్యాలయాలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి గురుకుల విద్యాలయాన్ని అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు పూర్వ విద్యార్థులకు అండగా ఉంటానని హరీశ్‌రావు హామీ ఇచ్చారు. విద్యాలయాల అభివృద్ధిపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి వారి ఉన్నతికి కృషి చేసినప్పుడే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. హరీశ్‌రావు ని కలిసిన వారిలో పూర్వ విద్యార్థులు కంది ప్రేమ్ కుమార్, అహ్మద్, ప్రసన్న, నందరాజ్ ఉన్నారు.

## పన్నులు చెల్లించని వ్యాపార సంస్థ సీజ్



ఉప్పల్, ఫిబ్రవరి 18 : ఉప్పల్‌లోని హైదరాబాద్ మార్బుల్స్ వ్యాపార సంస్థను ఉప్పల్ జీహెచ్‌ఎంసీ మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. కొంతకాలంగా రూ. 35 లక్షలు బకాయిలు ఉండడంతో నోటీసులు జారీ చేసి, మంగళవారం సీజ్ చేశారు. పన్నులు చెల్లించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం



మల్కాజిగిరి : జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) డైరీని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, ప్రధాన కార్యదర్శి వెంకట రామ్ రెడ్డి , ప్రసాద్, రాములు, మధుసూదన్ రెడ్డి , చంద్రశేఖర్ , నరేందర్ రెడ్డి ,మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కుల గణనను వినియోగించుకోవాలి

మేడ్చల్, ఫిబ్రవరి 18 : గతంలో చేపట్టిన ఇంటింటి కులగణనలో వివిధ కారణముల వలన వివరాలు నమోదు చేసుకోలేకపోయిన కుటుంబాలకు మరోసారి ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని కమిషనర్ నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 28వ తేదీ వరకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 040- 21111111, ఆన్‌లైన్‌లో https:// seeepcsurvey. cgg. gov. in ద్వారా లేదా నేరుగా మున్సిపాలిటీ కార్యాలయానికి ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటలలోపు వచ్చి నిర్ణీత దరఖాస్తు ఫారంలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.



కీసర, ఫిబ్రవరి 18 : తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌ను నాగారం మున్సిపాలిటీ పరిధి భోగారం మాజీ ఉపసర్పంచ్, బీఆర్‌ఎస్ నాయకుడు చెప్పాల వెంకట్రాంరెడ్డి కలిశారు. కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించారు. కేసీఆర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో పార్టీ క్యాడర్ ఏ విధంగా ఉందని అడిగి తెలుసుకున్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి ఏ ఆపద వచ్చిన వారిని నేరుగా కలిసి వారి కష్టాలను తీర్చాలని సూచించారు.



మేడ్చల్ కలెక్టరేట్ : బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గూడూరు మహేశ్ గౌడ్ మంగళవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాదకపూర్వకంగా కలిశారు. కేసీఆర్‌కు పుష్పగుచ్ఛంఅందజేసి శాలువాతో సన్మానించారు. పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాగారం బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పాడైపోయిన వస్తువులు వేలం

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 18 ః నాగారం మున్సిపల్ అధీనంలో అన్న పనికి రాని పాడైపోయిన వస్తువులను ఈ నెల 21వ తేదిన బహిరంగముగా వేలం వేస్తున్నట్లు కమిషనర్ భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు కమిషనర్ నాగారం మున్సిపాలిటీ పేరు మీది రూ.1,50,000/- డీడీని ఈ నెల 21న ఉదయం గం ll 11.30 లోపు అందజేయాలని, ఇతర వివరాలకై నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో కార్యలయం పని దినంలో, పని సమయంలో సంప్రదించాలని సూచించారు.



మల్లాపూర్ : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి పద్మ ఇటీవల మృతి చెందింది. మంగళవారం సైనిక్‌పురిలోని వారి నివాసంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, సోదరుడు వెంకటరెడ్డి, నీలంరెడ్డి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీధర్‌రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సెల్‌ఫోన్ చోరీ.. గంటలో రికవరీ

మీర్‌పేట, ఫిబ్రవరి 18 : సెల్‌ఫోన్ చోరీ ఘటనలో గంటలో జీనోమ్ వ్యాలీ పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. ఇ ది జీనోమ్‌వ్యాలీ పీఎస్ పరిధిలో సోమవారం రాత్రి చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు.. భా రత్ బయోటెక్ కంపెనీలో పని చేస్తున్న హరికృష్ణ విధులు ముగించుకుని రాత్రి 10:45 గంటల ప్రాంతంలో తుర్కపల్లి వైపు సెల్‌ఫోన్ మాట్లాడుకుంటూ వస్తున్నాడు. మధ్యలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మోటర్ సైకిల్‌పై వచ్చి ఫోన్ లాక్కొని పారిపోయారు. బాధితుడు తుర్కపల్లిలోని జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి భారత్ బయోటెక్ నుంచి తుర్కపల్లి వై పు రోడ్డులో సీసీ కెమెరాల చెక్ చేసి గం ట వ్యవధిలో కేసును ఛేదించారు. చో రికి పాల్పడిన తుర్కపల్లికి చెందిన చీర్ల ఠాగూర్, చీర్ల శ్రీశైలంను అదుపులోకి తీ సుకొని, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. చురుకుగా పని చేసిన సిబ్బంది జంగయ్య, చందు, యాదగిరి, లక్ష్మణ్‌ను డీసీపీ, ఏసీపీలు అభినందించినట్లు సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు.

## ద్విచక్రవాహనం చోరీ.. నిందితుడి అరెస్ట్

ఘట్ కేసర్, ఫిబ్రవరి 18: దవాఖాన ఎదుట పార్క్ చేసిన ద్విచక్ర వాహనాన్ని దొంగిలించిన నిందితున్ని అరెస్టు చేసి బైకు స్వాధీనం చేసుకున్న ఘటన ఘట్ కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ పరుశురాం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఘట్‌కేసర్ పట్టణంలోని మేడపాటి నగర్‌కు చెందిన సప్పిడి యశ్వంత్ రెడ్డి సోమవారం సాయంత్రం పట్టణంలోని ఓ దవాఖాన ఎదుట ద్విచక్ర వాహనాన్ని పార్క్ చేసి లోనికి వెళ్లాడు. తిరిగి వచ్చి చూడగా ద్విచక్ర వాహనం కల్పించలేదు. దీంతో ఘట్ కేసర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల సహాయంతో మహబూబ్ నగర్ జిల్లా పాతపాలెం నీలహళ్లికి చెందిన వడ్డె రాజును అరెస్టు చేసి ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## మహిళ అదృశ్యం



నేరేడ్‌మెట్ : మహిళ అదృశ్యమైన ఘటన నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై శ్రీనివాస్, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ఆదర్శ్ నగర్ నేరేడ్‌మెట్ పరిధిలో నివాసం ఉంటున్న గోరంట్ల మాధవి గృహిణి. అయితే భార్య ఫోన్ ఎక్కువ వాడుతుండడంతో భర్త హెచ్చరించగా ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో మనస్థాపం చెంది 17వ తేదీ ఇంటి నుంచి బయటకు వెళ్లి పోయింది. అంతటా వెతికిన ఆచూకీ లభించలేదు. దాంతో కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నామని తెలిపారు.

# ప్రజాసేవే లక్ష్యం.. కేసీఆరే స్ఫూర్తి



మాజీ కౌన్సిలర్ రమాదేవిమహిపాల్‌గౌడ్‌ను సన్మానిస్తున్న రమేశ్, తదితరులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 18 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ సాధనకర్త కేసీఆర్ స్ఫూర్తితో ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తానని ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్ తెలిపారు. మున్సిపల్ పరిధి ఎన్ఎఫ్‌సీ నగర్‌లోని ఆమె నివాసంలో మామిళ్ల లక్ష్మి, రమేశ్ దంపతులు, పలువురు మాజీ కౌన్సిలర్ రమాదేవిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలోనే ప్రజలకు న్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచినా అభివృద్ధి లేదన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ఆర్థిక, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన కేసీఆర్ స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచం వైర్‌లెస్ వైపు..

# పరుగులు పెడుతోంది

జవహర్‌నగర్, ఫిబ్రవరి 18: ప్రపంచం వైర్‌లెస్ పరిశోధనలవైపు పరుగులు తీస్తుందని, పర్యావరణ మార్పులకు అనుగుణంగా కాలంతో టెక్నాలాజీ కొత్త పుంతలు తొక్కుతుందని, ఏఐ వంటి సాంకేతికతో భారత్ వృద్ధి చెందుతుందని, డిజిటల్ యుగంవైపు నిపుణులు పరిశోధనలు చేయాలని ప్రొఫెసర్ మట్టి లాత్వా అహూ (యూనివర్సిటీ ఆఫ్ ఔలు), నిగెల్ జెఫెరీస్ ( డబ్ల్యూడబ్ల్యూఆర్ఎఫ్ ఛైర్మన్) అన్నారు. బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్‌లో ' వరల్డ్ రీసెర్చ్ ఫోరమ్ ' ను మంగళవారం బిట్స్ పిలానీ, డబ్ల్యూడబ్ల్యూఆర్ఎఫ్ సంస్థలు పరిశోధన నిపుణులతో నిర్వహించారు. కార్యక్రమాన్ని బిట్స్ పిలానీ క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సౌమ్యో ముఖర్జీ ప్రారంభించారు. మట్టి లాత్వా అహూ, భరత్ భాటియా మాట్లాడుతూ టెక్నాలజీతో అభివృద్ధి చెందుతున్న సవాళ్లు, స్థిరమైన గ్రీన్ కమ్యూనికేషన్ పరిష్కారాలు ఎలా సాధ్యమవుతాయో వివరించారు. వాతావరణ మార్పులు, వనరుల కొరత, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సాంకేతిక పెరిగితేనే మనుగడ సాగుతుందని, 6జీ, ఏఐ, ఐఓటీ కొత్త టెక్నాలజీతో నూతన ఆవిష్కరణలు సాధించవచ్చన్నారు. స్మార్ట్ వైర్‌లెస్ సిస్టమ్ తో తాజా పరిశోధనలు ఎలా ఆవిష్కరణ చేస్తారో నొక్కి చెప్పారు. ఈ మేరకు డబ్ల్యూడబ్ల్యూఆర్ఎఫ్ సదస్సులో వివిధ దేశాల నుంచి 30 మందికి పైగా ప్రపంచ నిపుణులు, వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. కార్యక్రమంలో డబ్ల్యూడబ్ల్యూఆర్ఎఫ్ వైస్ ఛైర్మన్ భారత్ భాటియా, పరిశ్రమల ప్రముఖులు, బిట్స్ ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడాపోటీల్లో ప్రతిభ

మేడ్చల్, ఫిబ్రవరి 18 : జాతీయస్థాయి క్రీడాపోటీల్లో గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడకు చెందిన సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. మహింద్రా యూనివర్సిటీలో ఇటీవల జాతీయ స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో వరలక్ష్మి, అనిల్, తిరుపతి తమ ప్రతాభా పాటవాలతో పతకాలు సాధించారు. వరలక్ష్మి 200 మీటర్ల పరుగు, లాంగ్ జంప్‌లో స్వర్ణ పతకాలు, 100 మీటర్ల పరుగులో రజత పతకం సాధించారు. అనిల్ 3వేల మీటర్లు, 1500 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం సాధించగా, తిరుపతి లాంగ్‌జంప్‌లో బంగారు పతకాన్ని సాధించారు. పతకాలను సాధించిన విద్యార్థులను కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్. శ్రీలత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి, పీఆర్వో రవి సుధాకర్ , ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్. వెంకట నారాయణను అభినందించారు.






# కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తాం



కబ్రస్తాన్‌లో పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్, ఫిబ్రవరి 18 : చిల్కానగర్ డివిజన్ లోని మైనార్టీ కబ్రస్తాన్ లో పెద్ద పెద్ద బండ రాళ్లు (బోల్డర్స్) తొలగించు పనులను మంగళవారం కార్పొరేటర్, జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్‌లోని మైనార్టీ కబ్రస్తాన్‌లో కమిటీ అధ్యక్షులు అబ్బో భాయ్, వారి కమిటీ సభ్యులు అభ్యర్థన మేరకు చనిపోయిన వారికి పూడ్చి పెట్టే స్థలంలో పెద్ద పెద్ద బండరాళ్ల ఉండడంతో ఇబ్బంది కలుగుతుందన్నారు. బండరాళ్లు తొలగించు పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారంగా మైనార్టీ సోదరులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్న హామీని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో ఒక్కొక్కటిగా అన్ని పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కాంట్రాక్టర్ మల్లేశ్ పనులు త్వరితగతిన పూర్తి చేస్తున్నాడని, ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా పని చేయిస్తున్నాడని అభినందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కొకొండ జగన్, సంతోష్‌నాయక్, శ్యామ్, మైనార్టీ కబ్రస్తాన్ కమిటీ అధ్యక్షులు అబ్బో భాయ్, కమిటీ సభ్యులు షఫీ, హనీఫ్, మహమూద్, మహమ్మద్, చోటే , బాబా, కాసిం పాల్గొన్నారు.

ఉప్పల్, ఫిబ్రవరి 18 : కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ అన్నారు. ఇందిరానగర్ స్ట్రీట్ నం. 9, 10లలో సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టాలని బస్తీ వాసులు కార్పొరేటర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ ఇంద్రానగర్‌లో భూగర్భ డ్రైనేజీలు, సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. మూడు వీధుల్లో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేయలేకపోవడంతో రోడ్లు వేయలేకపోయామని, నిర్మాణాలు పూర్తయిన సందర్భంగా రోడ్లు వేయిస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఫారుక్, రహీం అబ్దుల్, స్టీఫెన్, జయరాజ్, అన్వర్ పాషా, జుబేదాబేగం, సయ్యద్ ముస్తాఫా, మొహమ్మద్ యాసిన్, ప్రభాకర్, హైదర్ ఖాన్ పాల్గొన్నారు.



నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఇందిరానగర్ బస్తీ వాసులు

## తూ..తూ..మంత్రంగా కూల్చివేతలు

శామీర్‌పేట, ఫిబ్రవరి 18 : హైడ్రా బృందాన్ని అడ్డుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు దేవరయాంజాల్ 13వ వార్డులో రోడ్డు సమస్యకు పరిష్కారం చూపాలని తెలంగాణ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు బీఎన్.రామ్మోహన్ డిమాండ్ చేశారు. తూంకుంట మున్సిపాలిటీ దేవరయాంజాల్ 13వ వార్డులోని దళితవాడలో రోడ్డు సమస్యపై దళిత సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం హైడ్రాకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో హైడ్రా బృందం దేవరయాంజాల్‌కు చేరుకుని దళితవాడలకు ఇబ్బంది కరంగా ఉన్న తిరుమలకాలనీ ప్రహరీ, రోడ్డు విషయాన్ని పరిశీలించారు. కాలనీవాసులు హైడ్రా బృందాన్ని అడ్డుకోవడంతో తూ..తూ.. మంత్రంగా కూల్చివేతలు నిర్వహించిన బృందం సభ్యులు మున్సిపల్ కమిషనర్ మిగిలిన గోడను కూల్చివేసి దళితవాడలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని తెలిపి వెళ్లిపోయారు. దీంతో తెలంగాణ దళిత సమాఖ్య సభ్యులు, దళితవాడ వాసులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఫిర్యాదుపై సమస్య పరిష్కారం చూపకుండా తూ..తూ.. మంత్రంగా కూల్చివేతలు నిర్వహించిన అధికారులను, అధికారులను అడ్డుకున్న వారిపై నిరసన వ్యక్తం చేశారు. దళితులకు స్వేచ్ఛలేదనే విధంగా రోడ్డు మార్గాన్ని ఉపయోగించరాదనే విధంగా వ్యవహరిస్తున్న తిరుమల కాలనీ వాసులపై ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుని దళిత వర్గాల, ప్రజల మనోభావాలకు భంగం కలుగకుండా చూడాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్‌ను కలిసి తమ సమస్యను పరిష్కరంచాలని కోరారు.




హైడ్రా బృందం పనితీరుకు నిరసన వ్యక్తం చేస్తున్న దళితవాడ వాసులు, తెలంగాణ దళిత సమాఖ్య అధ్యక్షుడు రామ్మోహన్

# రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయండి



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ధర్మేంద్ర

ఘట్ కేసర్ : మేడ్చల్ జిల్లా ఈసీఐఎల్ లో మార్చి 1,2 తేదీల్లో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద కౌన్సిల్ సమావేశాల గోడపత్రికను మంగళవారం ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న యువజన విధానాలపై సమావేశంలో చర్చించి ప్రణాళికలను పాలకులకు పోరాటాల ద్వారా తెలియపరచనున్నట్లు తెలిపారు. రెండు రోజులపాటు జరిగే రాష్ట్ర సమితి సమావేశాల్లో మొదటి రోజు సాంకేతికత అభివృద్ధి, నిరుద్యోగ సమస్య రెండోరోజు బహిరంగ సభ ఉంటుందన్నారు. యువజనులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి సంపంగి శివ, సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఏసు బాబు, సంపత్, పరమేశ్ పాల్గొన్నారు.